# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసన ఫలితాలు

**తరగతి : 5** **విషయం: తెలుగు**

### వినడం ఆలోచించి మాట్లాడడం

* ఏదైనా చూసిన, విన్న, చదివిన రచనలలోని, సంఘటనల్లోని (హాస్యం, సాహస, సామాజిక మొదలైన విషయాలపై రాయబడిన కథలు, కవితలు మొదలైనవి) విషయాలను, సంఘటనలు బొమ్మలు, పాత్రలు, శీర్షిక మొదలైనవాటి గురించి సంభాషిస్తారు. ప్రశ్నిస్తారు.స్వతంత్రంగా వ్యాఖ్యానం చేస్తారు. తర్కించి నిర్ధారణకు వస్తారు.
* తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను సూక్ష్మంగా పరిశీలించి మౌఖికంగా తమ ప్రతిస్పందనను వ్యక్తీకరిస్తారు. ప్రశ్నిస్తారు.

### ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం

* భిన్న పరిస్థితుల మరియు లక్ష్యాల (Bulletin Board) నందు సూచన, కార్యక్రమ నివేదిక, మొదలైనవి) కొరకు చదువుతారు. రాస్తారు.
* విన్న లేదా చదివిన రచనల (హాస్య, సాహస, సాంఘిక మున్నగు విషయాధార కథ లేక కవిత) సారాంశం, ఘటనలు, బొమ్మలు, పాత్రలు, శీర్షిక మొదలైన వాటి గురించి సంభాషిస్తారు / ప్రశ్నిస్తారు / స్వతంత్రంగా వ్యాఖ్యానం చేస్తారు. వాదనచేసి నిర్ధారణ చేస్తారు.
* తమ పాఠ్యపుస్తకం ద్వారా ఇతర రచనా సామగ్రి (వార్తాపత్రికలు, బాలపత్రికలు, హోర్డింగ్స్) తెలిసికొని చదువుతారు. వాటిగురించి మాట్లాడతారు.

### ఆలోచించి వ్రాయడం

* భిన్న పరిస్థితుల మరియు లక్ష్యాల (Bulletin Board) నందు సూచన, కార్యక్రమ నివేదిక, మొదలైనవి) కొరకు చదువుతారు. రాస్తారు.
* తమ పరిసరాలలో జరిగిన విభిన్న సంఘటనలను సూక్ష్మపరిశీలనజేసి వాటిపై లిఖితపూర్వకమైన ప్రతిస్పందనను వ్యక్తీకరిస్తారు.
* స్వతంత్రంగా లేదా ఉపాధ్యాయుని నిర్దేశాలకు అనుగుణంగా రచనా ప్రక్రియను బాగా అవగాహన చేసికొని, తమ రచనను పరీక్షించుకుంటారు. వ్రాయబడే ఉద్దేశ్యము మరియు పాఠకులనుబట్టి రచనలో మార్పు చేసుకుంటారు.ఉదా: ఏదైన సంఘటనను వివరించడంగోడపత్రిక కొరకు రాయుట,ఎవరైనామిత్రునికిలేఖ వ్రాయుట.
* విన్న లేదా చదివిన రచనల (హాస్య, సాహస, సాంఘిక మున్నగు విషయాధార కథ లేక కవిత)సారాంశం, ఘటనలు, బొమ్మలు, పాత్రలు, శీర్షిక మొదలైన వాటి గురించి సంభాషిస్తారు / ప్రశ్నిస్తారు / స్వతంత్రంగా వ్యాఖ్యానం చేస్తారు. వాదనచేసి నిర్ధారణ చేస్తారు.
* స్థాయికి తగ్గ ఇతర విషయాలు, వృత్తులు, కళలు మొదలైనవి (ఉదా: గణితం,విజ్ఞానం,సాంఘిక, నాట్యకళ, వైద్యం)లో వచ్చే పదాలను తెలిసికొని సందర్భానుసారంగా వాటిని రచనలో ఉపయోగిస్తారు.
* పాఠ్యపుస్తకం మరియు దాని యొక్క ఇతర రచనా సామగ్రిలో సందేశాత్మక అంశాలను లిఖిత / బ్రెయిలీ లిపిలో వ్యక్తీకరిస్తారు.

### పదజాలం

*తెలియని పదాల అర్థములను నిఘంటువులో వెదుకుతారు.సందర్భానుసారంగా ఉపయోగిస్తారు.

### సృజనాత్మకత

* తమ ఊహతో కథ, కవిత, లేఖ మొదలైనవి రాస్తారు. కథ, కవితలను కొనసాగిస్తూ రాస్తారు.

### ప్రశంస

* వివిధ రచనలు (వార్తాపత్రికలు, బాలసాహిత్యం, రోస్టర్ మొదలైనవి) లో వచ్చే భావోద్వేగ అంశాలను (మౌఖికంగా / లిఖిత పూర్వకంగా)వ్యక్తీకరిస్తారు. ఉదా: 'సహకారం' కవిత చదివి పిల్లలు తాము తోటివారికి సహాయపడాలి అని అనుకుంటారు.

### భాషను గురించి తెలుసుకుందాం

* భాషా సూక్ష్మాలను దృష్టిలో ఉంచుకొని తమదైన భాషను రూపొందించుకుంటారు.
* భాషాసూక్ష్మాలను దృష్టిలో ఉంచుకొని తమ భాషా నిర్మాణంచేస్తారు. దానికి తమ రచనలో భాగస్వామ్యం కల్పిస్తారు.
* భాష యొక్క వ్యాకరణాంశాలు (ఉదా: విభక్తులు,క్రియ,కాలము, వ్యతిరేక పదాలు మొదలగునవి) గుర్తిస్తారు. వాటిని జాగ్రత్తగా ఉపయోగిస్తారు
* భిన్న లక్ష్యాలను రాస్తూ, తమ రచనలో విరామ చిహ్నాలైన, పూర్ణ విరామము, స్వల్పవిరామము, ప్రశ్నావాచకం, చిహ్నాలను జాగ్రత్తగా ప్రయోగిస్తారు.